
మాస్టర్ రైటర్
సూర్యదేవర
రామ్మోహనరావు
86 th Novel of your
Favourite Novelist
మనీ మనీ మనీ

మాస్టర్ రైటర్

# సూర్యదేవర రామ్మోహనరావు

**86th Novel of your favourite Novelist**

# మనీ మనీ మనీ

మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

# MONEY MONEY MONEY

(Serialised by 'Sakshi Funday' Weekly)

By
SURYADEVARA RAM MOHANA RAO

Published by :
MADHUPRIYA PUBLICATIONS
Machavaram, Vijayawada - 520 004

First Edition :
**2009**

Price :
Rs. 85-00

Cover Design :
DURGA RAO

Printers :
SRI CHAITANYA OFFSET PRINTERS
Vijayawada - 2

# మనీ మనీ మనీ

**ఆస్తులు, ఆదాయం** అధికంగా ఉన్న కుటుంబాలలో పిల్లలకు భరోసా ఎక్కువయి తక్కువ శాతం ఉన్నత చదువులు చదువుతుంటే, లేని ఇళ్ళనుంచి వచ్చే విద్యార్థులు బతుకుపట్ల భయంతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, రీజినల్ ఇంజనీరింగ్ కాలేజెస్ లాంటి ఉన్నత విద్యా సంస్థల్లో అగ్రస్థానంలో సీట్లు దక్కించు కుంటున్నారు. సంపన్నుల కుటుంబాలకు చెందిన పిల్లలెందుకు ఉన్నత విద్యా సంస్థల్లో ఎక్కువగా అడ్మిషన్లు పొందలేక పోతున్నారు...?

**ఒక భార్య :** ఏమండీ... ఫలానా వాళ్ళబ్బాయికి ఐఐటీలో సీటొచ్చిందట. అంతా గొప్పగా చెప్పుకుంటున్నారు. వాళ్ళకంతగా ఆస్తిపాస్తులు లేవు... అయినా బోలెడు గౌరవం దక్కింది. మనకు బోలెడు ఆస్తులున్నా, ఆదాయమున్నా ఆ గౌరవం మనకు దక్కేలా లేదు... ఎలా... మన పిల్లలక్కూడా ఐఐటీలో సీటొస్తే బావుంటుంది కదా....(బాధగా)

**ఆమె భర్త :** మన పిల్లలక్కూడా ఆ సీట్లు వస్తే మంచిదే. రాకపోతే మనమ్మాయికి ఐఐటీ చదివిన అబ్బాయిని భర్తగా తెద్దాం. మనబ్బాయికి ఐఐటీ చదివిన అమ్మాయిని భార్యగా తెద్దాం... కట్న కానుకల రూపంలో ఎంత ఖర్చయినా ఫరవాలేదు.

(ఈ సంభాషణపై జంట తాలూకు పిల్లలు విన్నారు. ఇంకెందుకు వర్రీ అనుకున్నారు. చదువుమీద శ్రద్ధ తగ్గించారు.)

* * * * *

**మరో ఇంట్లో...**

**భార్య :** ఏవండీ... ఫలానా వాళ్లమ్మాయికి ఐఐటీలో సీటొచ్చిందంట. మనవాళ్లు మామూలు ఇంజనీరింగ్ కాలేజీల్లోనే కదా చదివారు (నిట్టూర్పుతో...)

**భర్త :** ర్యాంక్ ఎంత...?

(భార్య ఆశ్చర్యపోయింది... భర్త నెగెటివ్ థింకింగ్‌కి...)

**భార్య :** ఐఐటీల్లో సీటు రావటమే చాలా గొప్ప విషయం. ర్యాంక్ ఎంతయితేనేం...? ఇండియన్ ఐఐటీస్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్‌కి పెట్టే ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ అంత టఫ్‌గా మరొకటి ప్రపంచంలోనే లేదట. ఈ విషయం వరల్డ్ గ్రేట్ యూనివర్సిటీస్ అయిన ఎమ్.ఐ.టి. (బోస్టన్), స్టాన్-ఫోర్డ్ (కాలిఫోర్నియా), హార్వర్డ్ (బోస్టన్) యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (లాస్ ఏంజిల్స్), యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (బర్కిలీ) కార్నెల్ యూనివర్సిటీ (న్యూయార్క్), పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ టెక్సాస్ ఎ అండ్ ఎమ్ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (సాన్ డియాగో), యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్ (అమెరికాలో టాప్ టెన్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్స్ ఇవి) లే ఒప్పుకున్నాయి.

**భర్త :** ఇంకా మంచి ర్యాంక్ వచ్చుంటే బావుండేది.

(ఇక ఇలాంటి వాళ్లను పాజిటివ్ థింకింగ్ వైపు మార్చలేం.... అని భార్య ఆలోచన)

(పై సంభాషణ ఈ జంట తాలూకు పిల్లలు విన్నారు. ఏదో ఒక కాలేజ్- పనైపోయిందిగా- ఏ ఇనిస్టిట్యూట్ అయితే ఏముందనుకున్నారు...)

*  *  *  *  *

**ఇంకో ఇంట్లో...**

**భర్త :** ఐఐటీ వచ్చిన స్టూడెంట్ ఫోన్ నంబరెంత...?

(భార్య ఆశ్చర్యంగా... ఎప్పుడూ ఎవరికీ ఫోన్ చేయని ఇంట్రావర్ట్ లాంటి తన భర్త అభినందించటానికి ఫోన్ నంబర్ అడగడం...?!)

భార్య నంబర్ చెప్పింది. భర్త ఆ స్టూడెంట్‌కి ఫోన్ చేశాడు.

**భర్త :** డబ్బుతో కొనగలిగేవి కొన్ని. శ్రమ, ప్రతిభతో మాత్రమే తెచ్చుకోగలిగేవి మరికొన్ని. కోట్లు డొనేషన్  ఇచ్చినా ఐఐటీ సీట్ తెచ్చుకోలేం. నిన్ను మనసారా అభినందిస్తున్నాను. ఐఐటీ  ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక, వరల్డ్ టాప్ యూనివర్సిటీల్లో డైరెక్ట్‌గా రీసెర్చ్‌లో చేరిపోవచ్చు. మిగతా ఇన్‌స్టిట్యూట్‌లో చదివినవారు ఎమ్.ఎస్/ ఎమ్.టెక్ పూర్తి చేస్తేగాని రీసెర్చ్‌లోకి తీసుకోరు. ఇలాగే కష్టపడి చదువు.

(వీళ్ల పిల్లలు పై మాటలు విన్నారు. పట్టుదల పెంచుకున్నారు- ఆ క్షణానే)

**మరోచోట :**

**భర్త :** తిరుపతి వెళ్తేనేనా వెంకన్న దర్శనం...? షిర్డీ వెళ్తేనేనా సాయి దర్శనం...?

**భార్య :** మరి ...?

**భర్త :** ఐఐటి కోసం శ్రమించేది ఎందుకు...? డబ్బు సంపాదన కోసమేగా? ఆ డబ్బు ఆల్‌రెడీ బోలెడు సంపాదించాను. మన పిల్లలు నేను సంపాదించింది పెంచకపోయినా, పోకుండా చూసుకుంటే చాలు.

(భార్య ఆర్గ్యుమెంట్ లేని దానిలా మిగిలిపోయింది)

పిల్లలకు ఉన్నత లక్ష్యాలు అక్కర్లేదా...? రీసెర్చ్ చేయటం, ఏదో ఒక గొప్ప విషయం కనుక్కోవటం అవసరం లేదా? డబ్బుంటే చాలా...? కేవలం డబ్బు సంపాదిస్తే చాలా...?

డబ్బు... డబ్బు... డబ్బు... మనీ... మనీ... మనీ... ఇదొక్కటే మానవాళిని సంతృప్తి పరచగలదా...? ప్రశాంతంగా, ఆరోగ్యంగా, ఆనందంగా, బ్రతికేలా చేయగలదా...?

* * * * *

జెమ్ షెడ్జీ నావల్ టాటా
(1839-1904)
జె.ఆర్.డి. టాటా
(1904-1993)
నావల్ టాటా
(1904-1989)
వర్తమానంలో
రతన్ టాటా

భారతదేశం వరస వలస పాలనకు లోనైనా, విదేశీయులు భారతీయ సంపదను దోచుకెళ్లినా, తగాదాలు పెట్టి వెళ్లినా, తంపులు పెంచి వెళ్లినా, సరే... భారతదేశం స్టీల్ తయారు చేయగలదు, కరెంట్ ఉత్పత్తి చేయగలదు, విశాల వంతమైన హోటల్స్ నిర్మించగలదు, విమానయానం ప్రవేశపెట్టగలదు, రసాయనాలు, మందులు, ఆటోమొబైల్స్ ఏవైనా తయారు చేయగలదు.

విదేశీయులు భారతదేశపు సంపదను దోచుకోగలిగారే కాని, మేథస్సుని ఏం చేయలేకపోయారని రుజువు చేసి లాక్షలాది మందికి ఉద్యోగాలు, అపారమైన సంపదను సృష్టించగలిగారు. జె.ఆర్.డి.టాటా, రస్సీ మోడీ, హెన్రీ ఫోర్డ్, గియోవాని ఆగ్నెల్లీ, కాన్రాడ్ హిల్టన్, రాక్ ఫెల్లర్, గళధారీ బ్రదర్స్, సర్ జాన్ హార్వేజోన్స్, రాబర్డ్ ఏండర్సన్, అకియో మోరిటా, మసారు ఇబుకా, లక్ష్మీ నివాస్ మిట్టల్, వారెన్ బఫెట్, బిల్‌గేట్స్, కార్లోస్, ముఖేష్ అంబానీ, అనీల్ అంబానీ, భారతీమిట్టల్, జి.డి.బిర్లా, కె.కె.బిర్లా, కుమార మంగళం బిర్లా, అజీమ్ ప్రేమ్‌జీ, నారాయణమూర్తి... ఒకరేమిటి ఎందరో దేశభక్తి నిండిన పారిశ్రామిక వేత్తలు

దేశాన్ని ప్రపంచపటంలో మొదటిస్థానం వైపు నడిపించే ప్రయత్నంలో నిర్విరామ కృషి చేస్తున్నారు.

*  *  *  *  *

లేమి నుంచి కలిమిని సృష్టించిన వారెప్పుడూ మార్గదర్శకులే... వీళ్ళందరూ వ్యాపార సామ్రాజ్యపు మార్గదర్శకులు... ఎంతో సంపద సృష్టించారు... ఎన్నో పన్నులు కట్టారు. ఎందరికో జీవన భృతి కల్పించారు. వీళ్లు తరచూ పుట్టరు. అప్పుడప్పుడు మాత్రమే... ఈ ట్రెండ్ సెట్టర్స్ ఈనాటి జీవన గమనాలే రేపటి పాఠ్యాంశాలు.

*  *  *  *  *

ట్రెండ్ సెట్టర్స్ జీవితాలు గ్రీజ్ పూసిన తాడుపై నడకలాంటిది. వీరి భౌతిక శరీరాలు వృద్ధాప్యానికి లోనైనా, వీరి ఆలోచనలు నిత్య యవ్వనంతో ఉంటాయి. వీళ్లు ప్రపంచం ఎటు వెళ్తే అటు వెళ్లరు. ప్రపంచాన్ని తమవైపుకి తిప్పుకుంటారు. తమ అవసరం ఉండేలా చేసుకుంటారు. దీజ్ ఆర్ ది లీడర్స్... లీడర్స్ బై బోర్న్... లీడర్స్ బై హార్డ్‌వర్క్... లీడర్స్ బై విజన్.

*  *  *  *  *

ఇలాంటివాళ్ళు అతి తక్కువగా జన్మిస్తారు. మరి మనదేశం మరింత ముందుకెళ్లాలంటే...?

జెనిటికల్‌గా ఏ క్వాలిఫికేషన్ లేకుండా పుట్టినవార్ని లీడర్స్‌గా మార్చుకోవాలి. మార్పు రావాలి. సెల్ఫ్ మేడ్ లీడర్స్ వీళ్లు. వీళ్లిప్పుడు కావాలి మనకు. వందల్లో కాదు. వేలల్లో కాదు... లక్షల్లో. అందుకే ఐ.ఐ.టీ.లు, ఐ.ఐ.ఎమ్.లు లాంటివి. వీటిల్లో చదివితే ఖచ్చితంగా లీడర్స్ అవుతారా? దీన్నే నెగిటివ్ థింకింగ్ అంటారు. శుభం పలకరా మగడా అంటే పెళ్లికొడుకు ఎక్కడ చచ్చాడు...? ఇదే ఈ దేశానికిప్పుడు అస్సలు అవసరం లేనిది.

*  *  *  *  *

ప్రయత్నించి ఓడిపోయిన వ్యక్తి, అసలే ప్రయత్నం చేయని వ్యక్తి కంటే గొప్పవాడు. నడవటం ప్రారంభించిన వ్యక్తి ఎప్పటికైనా, ఎక్కడికైనా చేరుకుంటాడు. నడకే మొదలెట్టని వ్యక్తి ఎప్పటికీ, ఎక్కడికీ చేరుకోలేడు. ఉన్నచోటే నిస్తేజంగా

మిగిలిపోతాడు. ఇలాంటి వ్యక్తులు మనదేశానికిప్పుడు అవసరం లేదు. అనవరతం శ్రమించటం... అపార సంపదను సృష్టించటం... అందరూ బతికేలా చూడటం... ఆపైన ఆధ్యాత్మికత....ఇవే ఏ దేశానికైనా ఆదర్శం.

* * * * *

తల్లిదండ్రులకు ఎంత సంపదున్నా, సంపాదన ఉన్నా పిల్లలకు కష్టం తెలిసేలా పెంచటమే వివేకం. కన్నీటి విలువ తెలిసేలా చేయాలి. కష్టం విలువ అర్థమయ్యేలా చేయాలి. డబ్బు సంపాదించటం ఎంత ప్రయాసతో కూడుకున్నదో అవగతమయ్యేలా చూసుకోవాలి.

డబ్బు ఖర్చు పెట్టినంత తేలిక కాదు సంపాదించడం. జీవితంలో విజయం సాధించటానికి మెట్లు, గట్లు అంటూ ఏమీ ఉండవు. శ్రమ, ఏకాగ్రత, పట్టుదలకు అదృష్టం తోడవటమే విజయం.

శతాబ్దం తరువాత కూడా టాటాల వాణిజ్య సామ్రాజ్యపు విజయ దుందుభిలు మోగుతూనే ఉన్నాయి. బిర్లాలు విజయ శంఖారావం పూరిస్తూనే ఉన్నారు.

వంద, యాభై సంవత్సరాల క్రితం పరిశ్రమలు స్థాపించి దేశప్రజలకు వస్తు సామగ్రిని అందిస్తూ వచ్చిన మిగతా పారిశ్రామిక కుటుంబాలు ఏవి...? ఎక్కడ...?

ఒకప్పుడు వస్త్ర ప్రపంచాన్ని శాసించిన బిన్ని కంపెనీ ఎక్కడ...? రేడియోలు తయారుచేసిన మర్ఫి కంపెనీ ఏది...? విల్లీస్ కంపెనీ ఎక్కడ...? రిలయన్స్ కంపెనీ రాకముందు వస్త్ర ప్రపంచాన్ని శాసించిన ఎన్నో బట్టల కంపెనీలు కళ్ల ముందే కనుమరుగై పోయాయి. ఎందుకు...?

కేవలం వారసుల అసమర్థతే కారణం. సంపన్న వర్గాల వారసులు అసమర్థులైన, సోమరులైనా కాలచక్రంలో ఆ కుటుంబాలు మసి బారిపోతాయి.

ఏమీలేని కుటుంబాల్లోని పిల్లలు బతుకుపట్ల భయంతో, బతకాలన్న ఆకాంక్షతో, పేదరికం కసిగామారి, అవసరాలు పట్టుదలగా మారి పైకెదుగుతారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1165**

* * *

**Read other novels of Suryadevara Rammohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409**